# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

10 బుధవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


## టిడిపికి గుడ్‌బై.. వైసిపికి జై జై...

### టిడిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన రమేష్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నాడు వినుకొండలో సి ఎం జగన్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండా మోస్తూ పార్టీ కోసం పనిచేస్తూ ప్రతి గడపను తొక్కి పార్టీ బలోపేతం చేస్తే నాకు టికెట్ లేదని చెప్పడం చాలా బాధ కరమన్నారు. టిడిపి పార్టీలో డబ్బులు ఉన్న వారికి సీట్లు దక్కుతాయి. ఆ పార్టీకి కష్టపడే నాయకులు అవసరం లేద న్నారు. టిడిపి పార్టీ ప్రజలకు సేవ చేసే పార్టీగా కొనసాగే పరిస్థితులు కనపడటం లేదన్నారు. చంద్రబాబు నాయుడు

4 లో




- ఈసారి ఎన్నికల్లో బాహుబలి ఏ పార్టీయో?
- జోరుగా పార్టీలు మారుతున్న నాయకులు,,,
- అభిమానమా లేక వ్యూహమా?
- ఈసారి పోటు ఎవరికో
- ఓట్ల కోసం పార్టీ ల పాట్లు
- చేరికల పేరుతో పార్టీల హంగామా

**బాహుబలి ఈ సినిమా అందరికీ గుర్తు ఉంధి కదా, ఇందులో సినిమా కంటే అందులో సేనాధిపతి కట్టప్ప రాజు బాహుబలిని ఎందుకు వెన్నుపోటు పొడిచాడు అని సెకండ్ పార్ట్ కోసం ప్రజలు ఎలా ఎదురు చూశారో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ కూడా జరుగుతున్న పరిణామాలు చూస్తే ఈసారి ఎన్నికల్లో ఏ పార్టీకి కట్టప్పలు జలక్ ఇవ్వబోతున్నారో అని పలువురు చర్చించుకుంటున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికల వేడి వేసవి వేడి కంటే అధికంగా ఉంది. అధికార ,ప్రతిపక్షాలకు ఈ ఎన్నికలు చావో రేవో కావడం తో ఎలాగైనా గెలవాలని చేస్తున్న వ్యూహాలు ఎవరికి అంతు పట్టకుండా ఉన్నాయి. ముఖ్యంగా పోలింగ్ దగ్గర పడుతున్నాడంతో జంపు జిలానిలా జోరు అధికంగా ఉంది. ఇంతకాలం ఒక పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు మరొక పార్టీలోకి మారిపోతుండడం, ఇన్ని రోజులు పార్టీలలో అనుభవించిన పదవులకు రాజీనామాలు చేస్తూ వేరే పార్టీలో చేర్చడ చూస్తుంటే ఇది నిజంగానే ఆయా పార్టీలపై అసంతృప్తా లేక వ్యూహం ప్రకారమే ఇలా చేస్తున్నారా అర్థం కావడం లేదనీ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం అధికార ప్రతిపక్షాలకు నమ్మిన బంటుగా ఉన్న నాయకులే పార్టీలు మారుతుండడం, వాళ్ల చెప్పే కారణాలు అంతగా నమ్మేలా లేకపోవడం చూస్తుంటే కావాలనే పార్టీలు దగ్గరుండి అవతల పార్టీలోకి తమ నాయకులను కార్యకర్తలను పంపిస్తూ బాహుబలి సినిమాల బాహుబలికి వెన్నుపోటు పొడిచే కట్టప్పలను తయారు చేస్తున్నారని, పోలింగ్ సమయానికి పూర్తిగా నమ్మించి నట్టేట ముంచడం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకప్పుడు యుద్ధం చేయాలంటే ఎదురుగా పోరాడే వారని, ప్రస్తుత రాజకీయ యుద్ధంలో మాత్రం పక్కనే ఉండి దెబ్బకొట్టేందుకు పెద్ద ప్రణాళికలో సిద్ధం చేశారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**పక్కలో బల్లెంల మారతారా?**

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఈ రాజకీయాలు చేస్తే నిన్న మొన్నటి వరకు అధినేతలకు భక్తులుగా ఉన్న నాయకులు కూడా అసంతృప్తి అంటూ పార్టీ ఫిరాయిస్తున్నారు. అలాగే కొన్ని కొన్ని నియోజకవర్గాలలో ఆధిపత్య పోరుతో ఒక్కరోజు ముందు కూడా ఇష్టారాజ్యంగా మాటల తుటాలు పేల్చిన నాయకులు కూడా పొద్దున్నే తాము కలిసిపోయాం, కలిసి పని చేస్తాం అని చెప్తుండడం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో మాత్రం కట్టప్ప క్యారెక్టర్‌లో చాలామంది నాయకులు జీవించేలా కనిపిస్తున్నారని పలువురు చమత్కరిస్తున్నారు. దూరంగా ఉంటే ప్రత్యర్థులు అలర్ట్ గా ఉంటారు కాబట్టి, మంచిగా పక్కనే ఉండి వెన్నుపోటు పొడిచే బాపతులు ఈ ఎన్నికల్లో చాలానే కనిపిస్తున్నాయని, అందుకే రాత్రికి రాత్రి అభిప్రాయాలు మారుతూ లేనిపోని నాటకాలు చేస్తున్నారని

4 లో

## కూటమి గెలుపు
## రైల్వే కోడూరుకి మలుపు



8 లో



## ఈసారి మెజార్టీ ఎవరికో?



**పుల్లంపేటలో అభయం ఇచ్చేదెవరు.! సొంత పార్టీ వారే ముంచనున్నారా..!!**

**అసంతృప్తి ఎవరికి తగలనుందో...!!!**

మిగతా 4 లో

## పోలీసుల కవాతు



చిన్నమండెం మేజర్ న్యూస్. సార్వత్రిక ఎన్నికల దృష్టి చిన్నమండెం ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపల్లి పంచాయతీలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీనివాసపురం గ్రామాలలో కేంద్ర బలగాలు వీధి వీధి తిరిగి కవాత్ నిర్వహించారు. జరగబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో కేంద్ర బలగాలు మండలాల్లో ఉన్నాయని కవాతు నిర్మించడం జరిగినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు

## డిహెచ్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక




పెనగలూరు,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పెనగ లూరు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరు మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారా యణ అధ్యక్షతన డి హెచ్ పి ఎస్ మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. భారత కమ్యూనిస్టు పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డి. హెచ్. పి. ఎస్. రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి మోడీ శివయ్య ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి పెనగలూరు మండల కమిటీ 12 మంది సభ్యులతో అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. డి. హెచ్. పి. ఎస్. మండల అధ్యక్షులుగా పందికాల రామయ్య, మండల కార్యదర్శిగా పి.శివశంకర్ పేర్లను ప్రకటించడం జరిగి నది. వెంకటరమణ, నారాయణ, పెంచలయ్య, నరసింహులు, నాగేంద్ర, వెంకటయ్య, జగన్నాథం, వెంకటసుబ్బయ్య ఈ మండలాల కమిటీ మెంబర్స్ ద్వారా మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు శంకరయ్య, గంగాపూర్ తేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధ వటం మండలం నేకనాపురం గ్రామ పంచాయతీ భాకరాపేట, సిద్ధవటం ప్రధాన రహదారి వద్ద మంగళవారం గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి చలి వేంద్ర ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి వడదెబ్బ తగలకుండా ద్విచక్ర వాహనాల్లో వెళ్లే ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చే విధంగా చలివేంద్ర ప్రారంభోత్సవం చేశామని తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పల్లెనిద్ర'లో ఒంటిమిట్ట సిఐ



సిద్ధవటం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గాంధీ వీధిలో సోమ వారం రాత్రి పల్లెనిద్రలో భాగంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురు షోత్తం రాజు గ్రామస్తులతో మాట్లా డుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగేదానికి అందరూ సహకరించాలని, ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరిగేదానికి అందరూ సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు సమస్యలు ఉంటే తెలియజేయాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నిధి ఓబులయ్య, జిల్లా పరిషత్ హై స్కూల్ కమిటీ చైర్మన్ మునిస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వశిష్ట డిగ్రీ కళాశాలలో పంచాంగ శ్రవణం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :పట్ట ణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ నారాయణ వర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు క్రోధి నామ సంవత్సరం పంచాంగం పై పెద్దలతో చర్చించారు ఈ సంవత్సరం మెండుగా వర్షాలు కురుస్తాయని సుఖ శాంతులతో ప్రజలు వర్ధిల్లు తారని పూజారులు వెల్లడించారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామ చంద్రారెడ్డి సుబ్బరాగవరాజు, విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది పండుగను పురస్కరించు కొని ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నూతన ఉగాది సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, కార్మికుల బాధలు కష్టాలు అన్నీ తొలగి పోవాలని, ఈ తెలుగు నూతన సంవత్సరంలో వారి సంక ల్పం నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీ నర్ల సమన్వయ కర్త రమణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ వైఎస్ ఆర్సిపి పార్టీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు, నారాయణ రెడ్డి(బాబు), ఏరియా కన్వీనర్ నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్లు బెల్లం సుబ్బారెడ్డి, చెంచ య్య, వైఎస్ఆర్సిపి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు

రామాపురం మేజర్ న్యూస్: ఘనంగా క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ బంధు మిత్రుల మధ్య జరుపుకున్నారు మంగళవారం తెలుగు సంవత్స రాది ఉగాది రోజున వేకువ జామున లేచి తలస్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పరిసర ప్రాంతాలలోని దేవాలయాలకు వెళ్లి అభిషేకాలు పూజలు నిర్వహించి తెలుగు సంవత్సరాది ఉగాది సంవత్సరం అంతా ప్రజలం దరూ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను ప్రార్థించారు ప్రతి ఒక్కరూ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఆరగించారు సమీపంలోని పురోహితుల వద్దకు వెళ్లి పంచాంగ శ్రవణం ఆచరించి సంవ త్సరంలో సంభవించే రకరకాల ప్రకృతి విశేషాలను స్వామివారిని అడిగి తెలుసు కున్నారు. ప్రతి ఊరిలో వెలసిన దేవాలయాలకు విగ్రహాలు శుద్ధి చేసి విశేష పూజలు నిర్వహించి పుష్పాలంకరణతో విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవం గా అలంకరించారు ముఖ్యంగా మండలంలోని శుద్ధ మల్ల గ్రామం ఓబుల్ రెడ్డి గారి పల్లెలో వెలసిన శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు నారాయణ స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహిం చారు మండలంలోని హరి హరాలయంలోని మహావిష్ణు దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు పంచాంగ శ్రవణ నిర్వహించారు

## శిల్పారామంలో అలరించిన నృత్యాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఉగాది పండుగను పురస్క రించుకొని మంగళవారం సాయం త్రం శిల్పారామంలో జరిగిన సాం స్కృతిక కార్యక్రమాలు సంద ర్భ కుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ముందుగా చంద్రశేఖర్ శాస్త్రి పం చాంగ శ్రవణం చేశారు. పులివెందుల మహేష్ యస్.కె.ఫిల్మ్ స్టూడియో దీక్షు ఈవెంట్స్ ఆర్కెస్ట్రా సంయుక్తంగా తెలుగుదనంతో ఉట్టిపడే జానపద, స్కిట్స్, సినీ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రణవాలయ పాహి పరిపాలయ పరమేశి నృత్యంతో మొదలైన ఈ కార్యక్రమాలు ఆసాంతం ఉల్లాసంగా జరిగాయి. ఒక ఛాన్స్ కామెడి షో సక్సెస్ మీట్‌లో భాగంగా హీరో పులివెందుల మహేష్, డైరెక్టర్ హేమ రెడ్డి, యాంకర్స్ సాయిఈశ్వరి, సాత్విక, హనీ వారిచే కార్య క్రమం అద్భుతంగా జరిగింది. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు శర్వాన, పరిపా లనా అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్లకు చంద్రబాబు భరోసా

### టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



బి .కోడూరు మేజర్ న్యూస్:టిడిపి అధినేత చంద్రబాబు ఉగాది పండుగ పర్వదినాన వాలంటీర్లకు రూ.5వేల జీతాన్ని రూ.10 వేలకు పెంచుతామని కీలక ప్రకటన చేశారని బి.కోడూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో బి.కోడూరు మండలంలో పనిచేసే వాలంటీర్ కేవలం ఒక పార్టీకే కాకుండా టిడిపి గెలుపు కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను తొలగించకుండా వారికి జీతాలను పెంచే విధంగా కృషి చేస్తామని భరోసా కల్పించారు.ప్రతి ఒక్క వాలంటీర్ కష్టపడి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వాలంటీర్లు రాజీనామా చేయొద్దన్నారు.

## శ్రీకోదండరామాలయంలో పంచాంగ శ్రవణం



మేజర్ న్యూస్ ఒంటిమిట్ట: తెలుగు నూతన శ్రీ క్రోదినామ సంవత్సర సందర్భంగా ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామా లయంలో టీటీడీ పర్యవేక్షణ లో ఆలయ ఆస్థాన పురోహితుడు మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ మంగళవారం ఉదయం పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను ప్రత్యేక అలంకరణలో మధ్య మంటపంలో వేదికపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనుని ఆరాధన, ఆలయ స్వస్తి పుణ్యా వాచనం నిర్వహించడం జరిగింది. ఆలయ పురోహితుడు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ, ఏలేశ్వరం. మధుమూర్తి, ముందు గా స్వామి అమ్మవార్ల ఆదాయ వ్యయాలు, వర్షాలు, పంటలు, పాడి,పశువులు, పంచలోహాల, వస్త్ర, సరుకుల ధరలు తదితర విషయాలన్నీ చెప్పిన అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల నామధేయాల ప్రకారం ఆదాయ, వ్యయాలు, రాజ, పూజితాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ టిటిడి సిబ్బంది, మండల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం కోదండ రామస్వామి గ్రామోత్స వం ఒంటిమిట్ట పురవీధుల్లో వైభవోపేతంగా నిర్వహించారు.

## రామకృష్ణయ్య సిద్ధాంతిచే పంచాంగ శ్రవణం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ నడి బొడ్డున ఉన్న శ్రీ అగస్త్యే శ్వరాలయంలో మంగళవారం ఉగాది పండుగలో సందర్భంగా తెల్లవారు జా మున నుండి అర్చక స్వాములు స్వామికి రుద్రాభి షేకం, అమ్మవారికి కుంకుమా ర్చనలు విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో సాయంత్రం వాస్తు జ్యోతి ష్యం సమస్త శుభ ముహూర్త పండితులు రామకృష్ణయ్య సిద్ధాంతిచే పంచాంగ శ్రవణం చేశారు. ఆలయానికి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఆలయ ఈఓ సహాయ కమీషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కొత్త జీవితాన్ని అలవర్చుకోవాలి

**వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి**



కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఎప్పటికప్పుడు సరికొత్తగా ఉంచు కోవా లని గాఢంగా వాంఛిస్తాడని, ప్రకృతి పరిశీలనతో ఇది అలవడిందని యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ కళా వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఉగాది వేడుకలను మంగళవారం కడప నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారం భించిన ఆయన మాట్లాడుతూ ఉగాది మానవ జీవితాన్ని యేటేటా సమీక్షించుకునేందుకు భవిష్యత్తులో ఉత్తమ మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. సభా ధ్యక్షులు, ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ సంస్కృతి సంభరితమైనదని, ఈ వారసత్వాన్ని భావితరాలకు అందిం చే స్ఫూర్తినిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, పూర్వ అధ్య క్షులు డా. విద్యాసాగర్ రెడ్డి, ఇంటాక్ పూర్వ అధ్యక్షులు ఎస్.ఎలియాస్‌రెడ్డి, సభ్యులు పోచంరెడ్డి సుబ్బారెడ్డి, కోకన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, పూర్వ కోకన్వీనర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగు వారి సంప్రదాయాలు ప్రకృతితో ముడి పడి ఉంటాయని సోదాహరణంగా వివరించారు. రాజంపేట ఇంటాక్ చాప్టర్ కో కన్వీనర్ షేక్ అబ్దుల్లా తెలుగులో ఉగాది సందేశం అందజేశారు. డాక్టర్ ఆర్.రంగ నాథరెడ్డి మాట్లా డుతూ ప్రకృతిని పరిశీలిస్తే మానవ జీవన గమనం ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చున్నారు. డాక్టర్ పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ మనిషి నాలుకే ఆయనకు మంచి, చెడులను సృష్టిస్తాయని తెలిపారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, లయన్స్ సభ్యులు గౌరీశంకర్, దేవతి రవీంద్రనాథ్, ఇంటాక్ మహిళా సభ్యులు రాణి, అసంతమ్మ, కొండారెడ్డి, రాఘవేంద్రవర్మ మాట్లాడారు అనంతరం నిర్వాహ కులు కవులను సన్మానించారు ఇందులో టిటిడి వేదిక యూనివర్సిటీ అసి స్టెంట్ ప్రొఫెసర్ రాజేష్ బట్టర్, స్థానిక అర్చకుడు విజయ్ బట్టర్ పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

## ఎస్సై పెద్ద ఓబన్న



సిద్ధవటం, మేజర్ న్యూస్: ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని సిద్ధవటం ఎస్సై పెద్ద ఓబన్న పేర్కొ న్నారు. సిద్ధవటం మండలం మూలపల్లి గ్రామంలో మంగళ వారం పల్లె దర్శిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సామాజిక మద్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ రాజకీయంగా గాని విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నియమావళి తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. 50 వేల రూపాయలు నుంచి నగదు తీసుకెళ్లరాదని, అలా తీసుకెళ్లాలంటే వాటికి తగిన పత్రాలను చూపించా లన్నారు. లేనిపక్షంలో ఆ నగదును సీజ్ చేస్తామని తెలియజేశారు. అలాగే గ్రామాల్లో గొడవలకు అల్లర్లకు పాల్పడ వద్దని ఒకవేళ ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసులు మూలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథ రెడ్డి



కలసపాడు. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కలసపాడులో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు. మత సామరస్యానికి ప్రతీ క అని బద్వేలు నియోజక వర్గపు అదనపు సమన్వయకర్త విశ్వనాధరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలసపాడు లోనీ సబ్ స్టేషన్ పక్కన మసీదు దర్గాలోని ముస్లిం అధ్వర్యంలో మండలం లోని ముస్లిం సోదరులందరికీ. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వనాథరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి నవాజు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు దీక్ష విరంప జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో హిందూ ముస్లిం సోదరులు బాయ్ బాయ్ అనే నినాదంతో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, పోకల మల్లికార్జునరెడ్డి బాలగురువురెడ్డి. రామాపురం మాజీ సర్పంచ్ బోరు బాలుడు. దేవేందర్ రెడ్డి ఎగువతములపల్లె గంగసాని నారాయణరెడ్డి ప్రభంజన కుమార్ కాశి నాయన మండలం సర్పంచులు గంగనపల్లి సర్పంచి ప్రభాకర్ రెడ్డి గురు బ్రహ్మం కలసపాడు షరీఫ్ ఫ్యాన్స్ స్టోర్ సుధా మండల వైసీపీ వైసిపి సర్పంచులు ఎంపీటీసీలు అన్ని గ్రామ పంచాయతీల వైసిపి నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# డా॥ వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో అలరించిన నృత్యాలు



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్: ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం డా: వైయస్ ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే మాస్టర్ రాజా ఆధ్వర్యంలో తెలుగు దనంతో ఉట్టిపడే జానపద, కోలాటం నృత్యాలు ఆకట్టుకున్నాయి. భరత వేదముగ నిరత నాట్యముగ కదిలిన పదమిది ఈశ నృత్యంతో మొదలై ఉల్లాసంగా జరిగాయి. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్య వేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ రాజా, పరిపాలనా అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో పంచాంగం శ్రవణం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణం లో మంగళవారం 2024 శ్రీ క్రోధి నామ సంవత్సరం 2025 గంటల పంచాంగం నీ పూర్వపు మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి ప్రధమ పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాములవారు ఆవిష్కరించారు. అనంతరం పంచాం గ శ్రవణం నిర్వహించారు. ఈ ఆవిష్కరణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య చారి శ్రీ దత్తాత్రేయ స్వాముల వారు పూర్వపు మేనేజర్ పెంచలయ్య కుమారుడు పిపి ఎన్ ప్రసాద్ గోవింద స్వాముల వారు మఠం ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివచార్యులు ప్రజలు పాల్గొన్నారు.

# శుభాలతో క్రోధి నామ సంవత్సరం

## ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను వైభవ్వేత్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా పూజారులు ఆకాంక్షించారు. ముఖ్యంగా దాదాపు రెండు గంటలకు పాటు జరిగిన ఈ పూజ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు ధ్వజారెడ్డి, సుకుమార్ రెడ్డి, తోట శివ సాయి, కిషోర్ రెడ్డి తోపాటు వైసీపీకి చెందిన సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కవితా, చెంగల్రెడ్డి, గోపి, చంద్రశేఖర్, నాయిని హరికృష్ణ రెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు కృష్ణారెడ్డి తోపాటు అన్వర్ బాషా, ముజీబు, కోడూరు మస్తాన్, ఎస్ కే సలీం, కొప్పుల శంకరయ్య, కరిముల్లా, నాగరాజా, పుష్పలత పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి వరద



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో మాజీ కౌన్సిలర్ అమీర్ ఆధ్వర్యంలో మంగళవారం సాయం త్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# 50 కుటుంబాల టిడిపి నుండి కాంగ్రెస్ చేరిక



కలసపాడు : మేజర్ న్యూస్ బద్వేలు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరారు. మంగళవారం సాయంత్రం కలసపాడు మండలంలోని రామాపురం గ్రామంలో టిడిపి నుండి ఎనుముల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి షేక్ బడే రసూల్, చిన్న వీరా రెడ్డి, యు ఓబులేసు, వెంకటేశ్వర్ రెడ్డి, ఎనుముల నడిపి అంకిరెడ్డి నాగయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఈ రామాపురంలో తెలుగుదేశం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండల కేంద్రంలోని పెద్ద మసీదులో జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరీముల్లా బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రఘురామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలన్నదే రంజాన్ విశిష్టత అని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయతకు ప్రతీకగా పేర్కొన్నారు రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారనీ అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మసకబారుతున్న పోలీస్ ప్రతిష్ట

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : ఎవరైనా తమకు అన్యాయం జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళతారు. ఒకప్పుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లి తమ సమస్యలు చెప్పుకుంటే తక్షణం పరిష్కారం లభించేది. ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. న్యాయానికి, ధర్మానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన పోలీసులే వాటికి తిలోదకాలు ఇచ్చి అక్రమ మార్గాల వైపు పయనిస్తే పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది. పోలీస్ స్టేషన్కు బాధితులు వెళితే వారికి అండగా నిలవాల్సిన పోలీసులే నిందితులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన సంఘటనలు దీనిని రుజువు చేస్తున్నాయి. కొద్ది రోజుల కిందట జరిగిన యాదవ యువకుని హత్య కేసులో నిందితులకు ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి సహకరించారని ఆరోపణలు వెళ్ళు వెతడంతో ఆయనను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా ఇదే పోలీస్ స్టేషన్ కు చెందిన రామయ్య అనే కానిస్టేబుల్ బద్వేల్‌కు చెందిన ఓ కారు యజమాని దగ్గర కారు అద్దెకు తీసుకుని రోజులు గడుస్తున్నా తిరిగి ఇవ్వకపోవడంతో ఆయన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు ఆరా తీయగా కారును వేరొకరికి తాకట్టు పెట్టినట్లు విచారణలో తేలింది. దీంతో వెంటనే ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సదరు కానిస్టేబుల్ ను సస్పెండ్ చేశారు. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి, కానిస్టేబుల్ రామయ్యలు సస్పెండ్ కావడం తీవ్ర చర్చనీయాంశం అయింది. వీరిద్దరి చర్యలు పోలీస్ శాఖకు మాయని మచ్చగా మిగిలిపోయాయని పలువురు చర్చించుకుంటున్నారు.

# భవిష్యత్తు బాగుండాలంటే పుట్టాను గెలిపించండి

## 7వ వార్డులో టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో ఎన్నికల ప్రచారం



ఖాజీపేట(మైదుకూరు) మేజర్ న్యూస్: భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ని గెలిపించాలని ఏడవ వార్డు ఎన్నికల ప్రచారంలో ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి నాయకులు ఏపీ రవీంద్ర కౌన్సిలర్ సుమలతలు ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ గెలిపించి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కటారి కృష్ణ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిపి సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు కృష్ణమూర్తి బిజెపి నాయకులు శ్రీధర్, డివి సురేంద్ర, పాశం సుధాకర్, నరసింహులు, గోవిందు, శీను, భార్గవ్ పాల్గొన్నారు

# వైభవంగా ఉగాది పండుగ



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట మండలంలో ఉగాది పండుగను వైభవంగా జరుపుకున్నారు. క్రోధి నామ సంవ త్సరం ఉగాది పండుగ సందర్భంగా బి.కొత్తకోట శ్రీషిర్డీసాయి బాబా ఆలయంలో సాయిబాబాకు ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పంచాంగం శ్రవణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్యులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులచే పంచాంగ శ్రవణం గడించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

# కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతి



బద్వేలు మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత స్వాతంత్ర సమరయోధుడు సామ్య వాది భూ పోరాటాల అధ్యుడు అయిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు సి.ఆర్ 30వ వర్ధంతిని పుర స్కరించుకొని సిపిఐ గోపవరం మండలం పిపి కుంట వద్ద జరుగుతున్న కేంద్రంలో ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం శ్రామిక విముక్తి కోసం జరిగిన అనేక పోరాటాల్లో కామ్రేడ్ రాజేశ్వరరావు అగ్రభాగాన నిలిచారని సంపన్న కుటుంబంలో జన్మించి నప్పటికీ సామాన్య జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శ ప్రాయుడిగా నిలిచారని జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో పనిచేసినప్పటికీ నిరాడంబరమైన నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన కమ్యూ నిస్టుగా జీవించారని అన్నారు కార్యక్రమంలో భూపోరాట కమిటీ కన్వీనర్ పి.వి.రమణ. కోకన్వీనర్ పెంచ లయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఖాదర్ భాష ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు బండి అనిల్ నాయకులు వెంకటయ్య కమిటీ సభ్యులు విజయ్ ఓబులేసు, బాలు, శివ, బీబీ వెంకటమ్మ, స్వాతి, సుప్రజ పాల్గొన్నారు

# ఎక్కడికక్కడ నిఘా..



**ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**డబ్బు, మద్యం ప్రవాహంపై ప్రత్యేక నిఘా**

**ప్రత్యేకంగా చెక్ పోస్టుల ఏర్పాటు**

**ఎన్నికలు ముగిసే వరకూ తనిఖీలు**

**ఇప్పటి వరకు రూ. 40లక్షలు పట్టివేత**

**అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి**





రాయచోటి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చింది. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు. వస్తువులు తదితరాలు నియోజకవర్గాలకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాల సరిహద్దుల్లో రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ భక్తవత్సలం బృందం, ఎన్నికల అధికారులు డేగ కన్ను వేశారు. ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలుచేసే విధానంపై ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నారు. రాజకీయ, ప్రచార సభలకు ఎలాంటి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందనే దానిపై పూర్తిగా సూచనలు చేశారు. డబ్బు, మద్యం పంపిణీ విషయంలో, ఎన్నికల నిబంధనలు ఎవరు గీత దాటినా సరే, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. ప్రచారాలపై నిఘా ఏంటుందని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, విద్వేషాలు సృష్టించేలా ప్రసంగాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాల్లో సుమారుగా రూ.40 లక్షలను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో నిత్యం వాహనాలను క్షుణంగా పరిశీలించిన తర్వాతే పంపుతున్నారు. ఉమ్మడి కడప జిల్లా నలుమూలల సరిహద్దుల్లో పోలీసుల పహారా పెంచారు.

**రూ.50 వేలకు మించితే...**

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల్లో రూ.50 వేలకు పైగా ఉంటే, ఆ డబ్బులు వేటికి సంబంధించినవో పూర్తి వివరాలు తనిఖీ బృందాలకు తెలియజేయాలి. వీటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను కూడా చూపాలి. రూ. 10లక్షల వరకు నగదు దొరికితే తనిఖీ బృందాలు ఆదాయ పన్నుల శాఖ అధికారులకు సమాచారం ఇస్తారు. వేసవి సెలవుల సందర్భంగా పలు జిల్లాలకు వెళ్లి వస్తున్న వాహనాలను తనిఖీలు చేసి వివరాలను నమోదు చేస్తున్నారు.

**వాహనాల తనిఖీలకు ప్రత్యేక బృందాలు.**

ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టులతోపాటు నగదు తరలిస్తున్నట్లు సమాచారం వచ్చినా, అనుమానం ఉన్న వాహనాలను తనిఖీ చేసేందుకు బృందాలను ఏర్పాటు చేశారు. పలుచోట్ల కేంద్ర బలగాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఇతర జిల్లాలు, ప్రాంతాల నుంచి మద్యం, డబ్బులు, ఎన్నికల నిబంధనలకు విరు ద్ధంగా ఉన్న వస్తువులు సరఫరా కాకుండా నిఘా పెంచారు.

# ఈసారి మెజార్టీ ఎవరికో?

పుల్లంపేట, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్‌కు, ప్రస్తుతం వైసీపీకి కంచుకోటగా ఉన్న పుల్లంపేట మండలంలో నాయకుల అడుగులు ఎవరికి అంతు పట్టకుండా ఉన్నాయి. ప్రజలు కూడా పైకి అందరికీ అభయహస్తం ఇస్తూ మద్దతిస్తామని తెలియజేస్తున్నా పోలింగ్ సమయానికి మాత్రం మొండి చేయి చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా వైసీపీ టీడీపీ పార్టీలలో క్యాడర్ కు కొదవ లేకపోయినా లీడర్లు మాత్రం అసంతృప్తిగా ఉన్నారు. అధికారంలో ఉన్న వైసీపీలో కూడా ద్వితీయ శ్రేణి నాయకులు చాలామంది మండలంలో ఒకరిద్దరికి తప్ప మిగిలిన వారు ఎవరికి ఈ ఐదేళ్లలో పనులు జరగలేదని, మమ్మల్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని, అధికారం ఉన్నా కూడా ఈ ఐదేళ్లలో తమకు ఎటువంటి లాభం జరగలేదని అసంతృప్తిగా ఉన్నారు. అలాగే ప్రతిపక్ష టీడీపీలో కూడా టిడిపి హయాంలో భారీగా లాభపడ్డ నాయకులు వైసిపి హయాంలో పార్టీ ని పట్టించుకోలేదని, గడిచిన ఐదేళ్లలో ఎంతో కష్టపడి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ప్రస్తుతం నిజమైన కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీకి కంచుకోటగా ఉన్న ఈ మండలంలో రానున్న ఎన్నికల్లో మాత్రం హోరాహోరీ తప్పదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న సమయంలో పోత్తులో భాగంగా రైల్వే కోడూరు సీటు జనసేనకు వెళ్లి సైకిల్ గుర్తు కాకుండా గాజు గ్లాస్ రావడంతో వైసీపీకి మరో సారి మెజార్టీ వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం వైసిపి టిడిపి గుర్తులు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ముఖ్యంగా చదువుకొని వారికి, వృద్ధులకు ఈ గుర్తులు బాగా తెలుసు. అయితే ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి గాజు గ్లాస్ గుర్తు రావడంతో ఇప్పుడు ఆ గుర్తును ప్రతి ప్రాంతానికి తీసుకువెళ్లి ప్రజల్లో గుర్తింపు ఉండేలా చేయాలంటే కొంచెం తలకి మించిన భారమే. దీనికి తోడు పోలింగ్ సమయంలో ఉన్న ఒత్తిడితో అటు ఇటు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పుల్లంపేట మండలంలో వైసిపి తో పాటు టిడిపి బలంగా ఉంది .అయితే ప్రస్తుతం టికెట్ జనసేనకి వెళ్లి గాజు గ్లాసు పై ప్రచారం చేయడానికి చాలామంది టిడిపి నాయకులు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. మరి వీరిని సమన్వయం చేసుకుంటూ జనసేన బిజెపి నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళితే జనసేనకు ఈ మండలంలో మంచి ఓట్లు పడే అవకాశం ఉంది.

అలా కాకుండా కేవలం పొత్తు ధర్మమంటూ నిర్లక్ష్యం వహిస్తే మాత్రం వైసిపి మెజారిటీని ఎవరు అడ్డుకోలేరని ఈ మండలంలో రాజకీయాలు తెలిసిన ప్రతి ఒక్కరు మాట్లాడుతున్న మాట. వైసీపీకి ఇక్కడ బలమైన నాయకులు ఉండడం, ద్వితీయ శ్రేణి నాయకులు పైకి సంతృప్తిగా ఉన్న లోపల మాత్రం అసంతృప్తిగా ఉన్నారు అనేది సత్యం. అలాగే టిడిపి నియోజవర్గ నాయకుల నిర్లక్ష్యంతో పుల్లంపేట మండలంలో టిడిపి లో కూడా అదే పరిస్థితి నెలకొని ఉంది. ఈ గ్రూపుల గోల ఎవరికి మేలు జరు గుతుందో తెలియదు కానీ పుల్లంపేట మండలంలో ఎవరికి మెజార్టీ వస్తే వారే విజయం సాధించే అవకాశాలు మెండు ఉన్నాయనీ గత ఫలితాలు నిరూపిస్తు న్నాయి. మరి చూడాలి కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తూ, ఒకరిద్దరి పైనే ఆధారపడి అధికార ప్రతిపక్షాల రాజకీయం రానున్న ఎన్నికల్లో ఏమలుపు తిరగనుందొ. చూడాలి రానున్న ఎన్నికల్లో సొంత పార్టీ వారే అధికార ప్రతిపక్షాలను ముంచనన్నారనే వార్తల నేపథ్యంలో ఏ పార్టీ లాభం పొందుతుందొ.

# కట్టప్పలతో పారా హుషార్

మొదటిపేజీ తరువాయి

పలువురు తెలియజేస్తున్నారు. మరి ఇప్పటికే అనేకమంది నాయకులు అటు నుంచి ఇటు నుంచి అటు గోడ దూకడంతో తనకి ఏ నియోజకవర్గాలలో ఎవరు బాహుబలి అవుతారో ఎవరు కట్టప్పలవుతారో పోలింగ్ ముగిసి ఫలితాలు వెలుపడితే తెలుస్తుంది. ఎవరు ఏమనుకున్నా ఈసారి ఎన్నికల్లో మాత్రం కట్టప్ప క్యారెక్టర్ తప్పనిసరిగా పనిచేసే పరిస్థితులు నెలకొన్నాయి అని రాజకీయ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

# టిడిపికి గుడ్‌బై.. వైసిపికి జై జై...

**నేడు సిఎం జగన్ సమక్షంలో ఆర్ఆర్ వైసిపిలో చేరిక**

**25 సంవత్సరాల నుంచి పార్టీ నమ్ముకొని పనిచేశా**

**టిడిపిలో డబ్బులు ఉన్న వారికే టికెట్లు**

**వైసిపి అధికారంలో ఉన్నా టిడిపి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాం**

**టిడిపి నాయకులకే గ్యారెంటీ ఇవ్వలేని బాబు రాష్ట్ర ప్రజలకు ఏం గ్యారెంటీ ఇస్తారు**

**పార్టీ కోసం కష్టపడిన వారికి బాబు గ్యారెంటీ లేదు, ష్యూరిటి లేదు**

**సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పనిచేయాలని నిశ్చయించుకున్న**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి కుర్చీ కోసం ఆర్టిఫిషియల్ హైప్ క్రియేట్ చేసి అధికారంలోకి వస్తామనే భ్రమలో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాల్సిన అవసరం రాయచోటి ప్రజలకు లేదన్నారు. గడచిన 25 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిని ఎక్కడ మచ్చ లేని వ్యక్తిని పార్టీ ఆదరించలేదంటే ఒక్క సారీ రాయచోటి ప్రజలు ఆలోచన చేయాలని అడుగుతున్నాను. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలుగు దేశంపార్టీ కార్యక్రమాలను ప్రజలల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతం చేశానన్నారు. టిడిపి అధిష్టానం కనీసం మాట్లాడే పరిస్థితి లేకండా, ఎవరిని లెక్క చేయకుండా ఏకపక్షంగా ఒక నిర్ణయం తీసుకోవడం చాలా బాధాకరమన్నారు. తండ్రి, కొడుకులు భద్రత వలయంలో ఉన్నారని కనీసం కలవడానికి వీలు లేకుండా అపాయింట్‌మెంటు అడిగితే ఇచ్చే పరిస్థితులు లేవన్నారు. టిడిపి పార్టీలో కొత్తగా చేరిన మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. ఎవరిని కూడా సంప్రదించకుండా కనీసం పార్టీ నుంచి కొంతమంది వ్యక్తులు వచ్చి మాట్లాడే ప్రయత్నం కూడా చేయాలేదంటే ఆ పార్టీలో సాంప్రదాయాలు, ప్రజాస్వామ్యం లేవన్నారు. ఇంతటి దారుణమైన స్థితిలో తెలుగుదేశం పార్టీ ఉంది కాబట్టి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి సిఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్సీలో పనిచేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. రాయచోటిలో తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పి వైఎస్ఆర్సిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో నాతో పాటు ఉన్నవాళ్లు ఎంతమంది ఉంటారు ఎంతమంది ఉండరు అనేది నాకు పెద్ద సమస్య కాదన్నారు. నన్ను వ్యక్తిగతంగా అభిమాంచే వాళ్ళు, నా వ్యక్తిత్వం తెలిసిన వాళ్ళు నా పనితీరును చూసిన వాళ్ళు ఒక్కసారి ఆలోచన చేయమని మీడియా ద్వారా కోరుతున్నా అన్నారు. ఇక్కడి చెత్తను మరేక్కడో వేస్తే ఆదరిస్తారా? అన్న చంద్రబాబు రాయచోటి, రాజంపేట విషయంలోచేసింది చెత్త రాజకీయం కాదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**- గ్యారెంటి పథకాలు విజయానికి సోపానాలు**

**- 12న వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన**

వేంపల్లె మేజర్‌న్యూస్:కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ప్రజల్లో నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సరమైన శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి తెలుగువారికి ఫలప్రదం, శుభప్రదం, జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు. గత నాలుగు రోజులుగా ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి జిల్లాలో బద్వేలు, కడప, కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారన్నారు. ప్రజల్లో నుంచి విశేష స్పందన, ఆదరణ వస్తోందన్నారు. దీంతో ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ప్రారంభమైందన్నారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ, నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అన్న నినాదం ప్రతిధ్వనిస్తోందన్నారు. గ్యారెంటి పథకాలు ప్రజల్లో విశేష ప్రభావాన్ని చూపుతోందని తులసిరెడ్డి అన్నారు. 5 గ్యారెంటిలతో కర్ణాటక, 6 గ్యారెంటిలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే 9 గ్యారెంటి పథకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## వైఎస్ షర్మిల జిల్లా పర్యటన..

ఈనెల 12న శుక్రవారం పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె, చక్రాయపేట, వేముల, లింగాల, సింహాద్రిపురం, పులివెందుల మండలాల్లో ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన ఉంటుందని తులసిరెడ్డి తెలిపారు. 13న జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో ఆమె పర్యటిస్తారన్నారు. ఈ పర్యటనలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ మంత్రి వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటారన్నారు. విలేకరుల సమావేశంలో సుబ్రమణ్యం, ధ్రువ, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ అలీఖాన్ పలువురు ముస్లిం సోదరులు వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక



చిన్నమండెం మేజర్ న్యూస్ : చిన్న మండి మండలంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల మాజీ ఎంపీటీసీ అలీఖాన్, ముస్లిం సోదరులు రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీటీసీ అలీ ఖాన్ ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని 13 గ్రామ పంచాయతీల నుండి టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొని వైసీపీ ప్రభుత్వం చిన్నమండెంలో బస్టాండ్ పరిసర ప్రాంతంలో పదిమంది ఉండడానికి కూడా వీలు లేకుండా పాలన సాగించిందని బస్టాండ్ పరిసర ప్రాంతంలో కంపు కొడుతూ రాకపోకలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండేటట్టు ఇప్పటికీ ఉందని చిన్నమండెం మండలం వారికి వైసీపీ ప్రభుత్వం వర్షాలు వస్తే చిన్నమండెం బస్టాండ్ చెరువుల మాదిరి గుంతలలో నీళ్లు నిలవడం ప్రయాణికులు ఎన్నో ఆటంకాలు కలిగించడం అంటే పరిస్థితి గత ఐదు సంవత్సరాల నుంచి ఉందని ఎవరు బాగుపరిచిన దాఖలాలు లేవని ముస్లిం సోదరులు ఈ సమావేశంలో వివరించారు మన మండల నియోజకవర్గ మండపల్లి కుటుంబానికి అవకాశం వచ్చిందని మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం సోదరులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు ఈ సమావేశంలో తెలియజేశారు. కార్యక్రమంలో రాయచోటి పట్నానికి చెందిన అర్చన స్కూల్ మేనేజర్ మదన్ మోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లికార్జున ఖాదర్ ఖాన్ రహంతుల్లా అలీఖాన్‌తో పాటు తెలుగుదేశం కార్య కర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు వారు తెలిపారు

# పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించండి

## మాజీ మంత్రి డిఎల్ రవీంద్రా రెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్: మైదుకూరు నియోజకవర్గ ప్రజలు పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించవలసిందిగా మాజీ మంత్రి డి ఎల్ రవీంద్రా రెడ్డి మీడియా ముఖంగా ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డిఎల్ రవీంద్రా రెడ్డి మంగళవారం నాడు ఖాజీపేట లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైదుకూరు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌కు మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా డిఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమైతే సుధాకర్ యాదవ్ శాశ్వతంగా ఎమ్మెల్యేగా ఉంటాడని రఘు రామి రెడ్డి రాజకీయాలకు పనికిరాడు అని సర్వే తేల్చి చెప్పిందన్నారు. రాజ కీయంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకినని కానీ సుధాకర్ యాదవ్‌కు మాత్రం నా మద్ద తు తెలుపుతున్న అన్నారు. సుధాకర్ యాదవ్ పద్ధతిగల రాజకీయ నాయకుడని ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా సుధాకర్ యాదవ్‌కు సపోర్ట్ చేయా లని నిర్ణయించుకున్నాని మూడు పార్టీల కలయిక దురదృష్టకరమైన కలయికగా అభివర్ణించారు.నా అభిమానులు, శ్రేయోభిలాషులు పుట్టా సుధాకర్ యాదవ్ కు సపోర్ట్ చేయలన్నారు. ఇప్పటికైనా సుధాకర్ యాదవ్ ప్రతి ఊరు తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని ఒక డైరీలో నోట్ చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమిదే అధికారమని నాకు వ్యక్తిగతంగా ఏ పదవులు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంపీకి ఓటు వేసేవారు వివేకం సినిమా చూసి ఓటు వేయాలన్నారు. క్రియాశీలక రాజకీయాల నుండి వైదొలుగుతున్నాని గ్రామాలకు వెళ్లి ప్రచారం చేయనని డిఎల్ పేర్కొన్నారు.

# చికెన్ వ్యర్థాల తరలింపును అరికట్టలేరా?

## ప్రజా ప్రతినిధులు అధికార వ్యవస్థ పనితీరుపై విమర్శలు



చిట్వేలి మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూరి రోడ్డు సరిహద్దు వెంబడి వెళ్తున్న చికెన్ వ్యర్థాల వాహనాలను రాకుండా చేయవలసిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధుల పైన ఉంది అటు అధికారులు కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని దానిపైన దృష్టి పెట్టక పోవడం బాధాకరము ఇంత పెద్ద వ్యవస్థలో ఇలాంటి వ్యర్థాలు పోకుండా చేయవలసిన బాధ్యత చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అప్రమత్తత చేసే డిపార్ట్మెంటులో ఉన్నాయి అలాగే పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ దీనిపైన దృష్టి పెట్టవలసి ఉంది .ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి వ్యర్థాలు తరలించకుండా నిలువరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కుళ్లిన చికెన్ వ్యర్థాలను తరలించి రొయ్యల చెరువులో వేయడం వలన ప్రమాదకరమైనటువంటి వ్యాధులు వస్తాయి అని ప్రజలలో భయాందోళనలు ఉన్నాయి ఇటీవల వర్షాలు భారీగా పడటంతో అవి రాపూర్కి వెళ్లే దానికి వీలు కాకపోవడంతో చెర్లోపల్లి రోడ్డు దగ్గర ఉన్న చెక్పోస్ట్ వద్ద వాహనం నిలిపి వాగులో వేస్తునడం చూస్తే వ్యవస్థలో ఎంతవరకు పని చేస్తున్నాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇంత పెద్ద వ్యవస్థను ఉండి ప్రజాప్రతినిధులు ఉండి ఏది ఏమైనప్పటికీ చికెన్ వ్యర్థాలను పూర్తిగా నిలువరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది దీనిపైన సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలలో చైతన్యం వచ్చినంత వరకు కొంతమంది ఇలాంటి వ్యర్థాల ను తరలిస్తూ ఉంటారు అన్నది నగ్నసత్యం ప్రజలలో చైతన్యం రావాలి ఇలాంటి వాటిని నిరోధించాలి అని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు.

# వేసవి తీవ్రత దృష్ట్యా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, ఏప్రిల్ 9: తావరణ శాఖ సూచనల నేపథ్యంలో... జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్లో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ బారిన పడకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల న్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఏదైనా సమస్య ఉంటే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08561-293006కు ఫోన్ చేసి తెలపాలన్నారు. అలాగే అవసరమైన అత్యవసర సేవల కొరకు వివిధ శాఖల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపరీతమైన జ్వరము, వడదెబ్బకు గురైతే వెంటనే సంబంధిత పిహెచ్సి సిహెచ్‌సిలకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. వైద్య పరంగా అత్యవసర సేవల కొరకు 108కు ఫోన్ చేయాలన్నారు. వేసవిలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాల సంభవిస్తే వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయా లన్నారు. త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230కు ఫోన్ చేసి తెలపాలన్నారు. వేసవిలో ఎదుర్కొనే వ్యవసాయ, ఉద్యానవన, పశువులకు సంబంధించిన సమస్యలకు సంబంధిత ఆర్బికే కేంద్రాలను సంప్రదిం చాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల సమస్యలకు సంబంధించి సంబంధిత ఏఈ, డిఈ లను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికలు ముగిసే వరకు విద్యాసంస్థల అడ్మిషన్లు ఆపాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కడప వైయస్సార్ ప్రెస్ క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఆర్ ఎస్.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ యాదవ్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యదర్శులు పవన్, తరుణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేడిపెరిగింది, ఎన్నికల ప్రచారం నేపథ్యంలో రాయలసీమ శాసనమండలి సభ్యులు సహకారంతో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలో వాలంటీర్స్ సహకారంతో పిల్లల తల్లిదండ్రులతో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంలో ఇరు పార్టీలు ఎవరికి తోచిన పద్ధతిలో పిల్లల ద్వారా తల్లిదండ్రులను స్కూలుకు పిలిపించుకొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విద్యార్థులను ఎన్నికల్లో ఉపయోగ పెట్టుకోకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ కడప జిల్లాలో స్కూలు, కాలేజీల యాజమాన్యం, సిబ్బంది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి కొత్త తరహా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఎన్నికల ముగిసే వరకు ప్రత్యేక తరగతుల పేరిట పిల్లల తల్లిదండ్రులను స్కూల్స్ కాలేజీల దగ్గరికి పిలవకుండా ఎన్నికల కోడ్ అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు స్కూల్స్, కాలేజీలలో అడ్మిషన్ల తీసుకోవాలని డోర్‌టుడోర్ క్యాంపియన్ ఆపేటట్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తక్షణమే రాష్ట్రంలో రాయలసీమ కడప జిల్లా లాంటి ప్రధానమైన ప్రాంతాలలో మే 13వ తేదీ వరకు ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యం అడ్మిషన్ పేరట గాని ప్రత్యేక తరగతుల పేరిట గాని తమ విద్యాసంస్థల బ్రోచర్లు పట్టుకొని ప్రచారం చేయకుండా చర్యలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారు లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఆర్.ఎస్.వై.ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, బెన్నీ, శ్రావణ సాయి, చరణ్ దీపక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద రాకపోకలు జరిగేదెన్నాడో..!





కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలం ఎర్రగుడిపాడు లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద గత మూడు నెలలుగా నిత్యం నీటిలో రాకపోకలు చేస్తున్న గ్రామ ప్రజలు రైల్వే అధికారులకు తెలిపిన ను పట్టించుకోకపోవడంతో ఉగాదిపండుగ నాడు ప్రజలు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో ఆయిల్ ఇంజన్ ను ట్రాక్టర్లతో కలిపి నీటిని బయటికి పంపించి వేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత రైల్వే అధికారులు తక్షణమే స్పందించి ఇక్కడ గ్రామ ప్రజలకు ఉన్నటువంటి రైల్వే ఎంటర్ బ్రిడ్జి కింద నిలిచి ఉన్న నీరును తొలగించి ప్రజలు రాకపోకలు సాగించేందుకు తగిన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

## ఎన్డీఏ అభ్యర్థులు గెలవాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో పూజలు



బి.మఠం, మేజర్‌న్యూస్ : ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా ఎన్డీఏ అభ్యర్థులు గెలవాలని బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో మైదుకూరు భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అలాగే కడప టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కిషోర్, శీను, సుధాకర్, కొండయ్య తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక కొత్తపల్లె పంచాయితీ అమృతానగర్ నందు సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగా సందర్భంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి. ఈ కార్యక్రమంలో అమృతానగర్ ఎంపిటిసి సౌభాగ్యమ్మ మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి. సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కొత్తపల్లె పంచాయితీ అమృతానగర్ నందు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగా సందర్భంగా మంగళవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి. ఈ కార్యక్రమంలో అమృతానగర్ ఎంపిటిసి సౌభాగ్యమ్మ మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి. సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కరణలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో గుర్తుతెలియని వృద్ధుడు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా హాస్పిటల్ సిబ్బంది బంధువులు ఎవరు స్పందించకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాలంటీర్లకు చంద్రబాబు భరోసా

### టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు ఉగాది పండుగ పర్వదినాన వాలంటీర్లకు రూ.5వేల జీతాన్ని రూ.10 వేలకు పెంచుతామని కీలక ప్రకటన చేశారని కలసపాడు మండల టిడిపి మండ పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గి రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కలసపాడుమండలంలో పనిచేసే వాలంటీర్ కేవలం ఒక పార్టీకే కాకుండా టిడిపి గెలుపు కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను తొలగించకుండా వారికి జీతాలను పెంచే విధంగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ప్రతి ఒక్క వాలంటీర్ కష్టపడి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో వాలంటీర్లను తొలగించకుండా కొనసాగిస్తామన్నారు. ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లతో వెట్టి చాకిరి చేపించుకొని కేవలం 5వేల జీతంతోనే సరి పెట్టడం దుర్మార్గమన్నారు. అది ఆలోచించిన చంద్రబాబు నాయుడు కష్టపడిన వారికి 10వేలు జీతం పెంచుతామని భరోసా కల్పించడం సంతోషకరంగా ఉందన్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి వాలంటీర్ వైసిపి మోసపూరిత మాటలు విని రాజీనామా చేయొద్దన్నారు. టిడిపి అధికారంలోకి రాబోతుందని ఎవరు అధైర్య పడకుండా టిడిపి గెలుపుకు కృషి చేయాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

## టిడిపి నుండి వైసీపీ లోకి చేరికలు



దువ్వూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలంలో టిడిపి నుండి వైసీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు మూలేపల్లి అబ్దుల్ వహాబ్(రిటైర్డ్ టీచర్), ఆయన కుమారుడు హర్షద్, భీమునిపాడు వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి మైదుకూరు నియోజవర్గ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. శెట్టిపల్లె రఘురామిరెడ్డి వైఎస్ఆర్సిపి కండువా మెడలో వేసి వారిని సాధారంగా పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల నాయకులు, బ్రహ్మంగారిమఠం మండల నాయకులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



రాజంపేట, మేజర్‌న్యూస్ : క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా వైబియన్ పల్లెలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాదిలో ప్రజలు సంతోషంగా ఉండాలని, ఆంజనేయుని అభయం అందరికీ ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నూతన సంవత్సర సందర్భంగా భక్తులందరూ పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన స్వచ్ఛంద సేవా సంస్థ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి.ఆర్.ఆర్ టి.పి.పి సమీపంలో కలమళ్ళ గ్రామంలో ఉగాది పండుగ పర్వదినాన ఉచిత చలివేంద్రం తోపాటు మజ్జిగ పంప్పిని కార్యక్రమాన్ని మంగళవారం వెంకట ధర్మ శ్రీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిరంతర సేవ చేయడమే తమ లక్ష్యమని, విపరీతమైన వేసేవి మొదలైందని తాగడానికి నీళ్లులేని పరిస్థితి నీరు ఉన్నా కూడా అంత కమర్షియల్ అయిన పరిస్థితి, పరిస్థితులలో చుట్టుపక్కల పల్లె ప్రజలు దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు స్కూల్ పిల్లలకు రోజువారి పని చేసుకునే కూలీలకు మండు ఎండల్లో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మొదలు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కలవల్ల ఏఎస్ఐ మబ్బులు భాష చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలవల్ల ఎంపిటిసి పొన్న శ్రీనివాసులు తారక రామారెడ్డి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య, జాతీయ బీసీ రాష్ట్రకార్యదర్శి సాంబశివరెడ్డి, రాము, ఇందిరా, రమణ, వెంకటేష్, చంద్ర, శీను, దుర్గా పాల్గొన్నారు.

## తి.తి.దే. ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకలు



రాజంపేట, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక మెయిన్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగాయి. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, వి. హెచ్. పి.రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఆలయ వేద పండితులు యతిరాజం హరినాధ శర్మ గావించిన పంచాంగ శ్రవణం భక్తుల ను ఆకట్టుకుంది. 12 రాశుల వారీగా రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను, అదృష్ట సంఖ్యలను వివరించారు. సంక్రాంతి పురుష నిర్ణయం, కర్తరి మౌఢ్యమి నిర్ణయం, నక్షత్ర వివరణ ధాన్యాది వర్షాది కాల నిర్ణయం, ఈ సంవత్సరము మనదేశంలో ఎక్కడా కూడా గ్రహణములు లేవన్నారు. మే ఒకటో తారీకు నుండి జూలై ఏడో తారీఖు వరకు శుక్ర మౌఢ్యమి ఉంటుందని తెలియజేశారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ చేశారు.

## అర్చకులలకు పురస్కారాలు సంతోషించదగ్గ విషయం

### జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: దేవాదాయశాఖలో అర్చక సిబ్బం దికి తెలుగు సంప్రదాయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన ఉగాది పురస్కారాలను ప్రదానం చేయడం సంతోషించదగ్గ విషయమని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం కలెక్టరేట్ లోని జేసీ ఛాంబర్ లో.. శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకుని జిల్లా దేవాదాయ శాఖ పరిధిలో సేవలందిస్తున్న ఆరుగురు అర్చకులు, వేదపండితులకు జేసీ గణేష్ కుమార్.. ఉగాది పురస్కార ప్రదానం, సంభావన బహుకరించి వారిని సత్కరించారు. ఈ గౌరవ పురస్కారాలను జిల్లాకు చెందిన ఎస్. సాయిప్రసాద్ శర్మ (శ్రీ నీలకంటేశ్వరస్వామి దేవస్థానం, వేంపల్లి), విజయ్ కుమార్ భట్టర్ (శ్రీ బాలాజీ దేవస్థానం, గడ్డిబజార్, కడప), ఎం. సుబ్రమణ్యం శర్మ (శ్రీ సోమేశ్వర స్వామి దేశవస్థానం, దేవుని కడప), వీణా మనోజ్ కుమార్ (శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, ఒంటిమిట్ట), పవన్ కుమార్ (శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, ఒంటిమిట్ట), వరప్రసాద్ శర్మ (శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొండాపురం)లకు జేసీ గణేష్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా ఒక్కొక్కరికి రూ.10,116/-ల సంభావన, శాలువా, దోవతి, కండువా, పండ్లు, ప్రశంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. లోకం సుభిక్షంగా ఉండాలని, సమాజం సుఖ శాంతులతో వర్ధిల్లాలని ప్రతి రోజూ దైవ సేవలో నిమగ్నమయ్యే ఆలయ అర్చకులు, వేదపండి తులకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కల్పిస్తున్న ఈ గౌరవ పురస్కారం అభినందనీయం అన్నారు తమకు ఆర్థిక సాయం, గౌరవ పురస్కారాన్ని అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ.. తమ సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్ వారు.. వెయ్యేళ్లు వర్ధిల్లాలని, వారి అధికారంలో జిల్లా సుభిక్షంగా ఉండాలని.. పురస్కారాలు అందుకున్న అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనాలు పలుకుతూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది అందరికీ ఉగాది పచ్చడి, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఏవో విజయ్ కుమార్, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ శంకర్పిఆర్వో, స. పౌ.సం. శాఖ, వైఎస్ఆర్ జిల్లా. బాలాజీ, దేవాదాయ శాఖ ఈవోలు రమణా రెడ్డి, శ్రీధర్, ఏ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీశ్రీశ్రీ పెద్ద పేరయ్య స్వామి వారి ఆరాధన మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వరముచే జన్మించిన శ్రీ సిద్ధగురు స్వాముల వారి కుమారులు శ్రీ పెద్ద పీరయ్య స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజున మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు శ్రీ సిద్ధయ్య స్వామి వారి మఠం మఠాధిపతులు తెలిపారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ పూల పూజ వస్త్రాలంకరణ గ్రామోత్సవం మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ అన్న సత్రంలో అన్నదానం నిర్వహించారు అలాగే చింతామణి నాటకం అద్దంకి శ్రీనివాస్ కళాకారుల బృందంచే నాటకం నిర్వహించారు. బుధవారం పెద్ద బండలాగు పోటీలు చిన్న బండ ఎక్కువ దూరం లాగిన వృషబరాజులకు బహుమతులు కలవన్నారు. అనంతరం మహా ప్రసాద వినియోగంతో ముగుస్తాయని మఠాధిపతులు శ్రీ రామకృష్ణ స్వాములు తెలిపారు.

## నిజాయితీ నిబద్ధత గల సంపాదక శిల్పి ఎఎస్ రామన్

### ఆచార్య టి.రామప్రసాద రెడ్డి



కడప ఎర్రముక్కుపల్లె మేజర్‌న్యూస్: ఇరవై అయిదు సంవత్సరాలు భారతీయ పత్రికా రంగంలో పాత్రికేయులుగా నిబద్ధతతో పనిచేసి, తన వ్యాసాలతో, సంపాదకీయాలతో, ఉపన్యాసాలతో జిల్లా కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన సంపాదక శిల్పి ఎ.ఎస్.రామన్ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. వైవీ యు ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం ఎ.ఎస్. రామన్ 106వ జయంతిని నిర్వహించారు ఇందులో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాద రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా ఎ.ఎస్.రామన్ చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళు లర్పించారు. తర్వాత ఆచార్య టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎ.ఎస్.రామన్‌కు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మర్రి చెన్నా రెడ్డి వంటి రాజకీయ ప్రముఖులతో మంచి పరిచయాలున్నాయని, వారితో జరిపిన ఇంటర్వ్యూలు బాగా ప్రాచుర్యాన్ని పొందా యన్నారు. ఆయన పుస్తకాల న్నింటికీ భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ముందుమాట రాయడం విశేషమన్నారు. ఆయన నీతి, నిజాయితీలతో, ధైర్యంతో సంపాద కీయాలు రాశారని, చైనా యుద్ధ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ అసమర్థ విధానాలను ఎండగట్టారన్నారు. ఎ.ఎస్.రామన్‌ఔ ప్రొద్దుటూరుకు చెందినవారని, ఆయన తండ్రి ఎ.కె.మునిగా ప్రసిద్ధుల్కైన అవధానం కృష్ణముని అని, ఆయన సాహితీవేత్త, సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులన్నారు. ఎ.ఎస్.రామన్ బహుభాషా కోవిదుడని, ఆయన తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీషు, ఫ్రెంచి భాషల్లో మంచి వాగ్ధాటి కలవాడన్నారు సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ ఎ.ఎస్.రామన్‌కు విద్యార్థి దశనుండే సాహిత్యం పై మక్కువ ఎక్కువని, ఆయన రాసిన అనేక వ్యాసాలు త్రివేణి, భారతి, గృహలక్ష్మి వంటి వివిధ పత్రికల్లో అచ్చయ్యాయన్నారు. ఆంగ్లంలో రచించిన వ్యాసాలు ట్వంటీయత్, త్రివేణి పత్రికల్లో వచ్చాయన్నారు. అవధానం సీతారాముడు అనే తనపేరును ప్రసిద్ధ శాస్త్రవేత్త సి.వి.రామన్ ప్రభావంతోఆయనఎ.ఎస్.రామన్‌గా మార్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

### జెబీఎన్‌పి నేత దాసరి రవిశంకర్



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ కు, పార్టీ ముఖ్య నేతలకు తెలుగు సంవత్సరాది ఉగాది, ముస్లిం మైనార్టీల ప్రజలకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు రాబోయే ఎన్నికల్లో పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి రాజకీయాల పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే వైఎస్సార్ సీపీ దుష్ట పాలన నుండి విముక్తి పొందాలని కోరారు తమ పార్టీ టార్చిలైట్ గుర్తు పై ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## నిరుపేద మహిళకు నిత్యావసర సురుకులు పంపిణి



కడప సిటి మేజర్‌న్యూస్: రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతల్య ఆధ్వర్యంలో స్థానిక మసాపేటలోని దొరల సమాధుల తోటకు కాపలాగా వున్న మహిళకు బియ్యం, సరుకులు, బట్టలు అందజేశారు. తధానంతరం రక్షణ ఆధ్వర్యంలో సమాధుల తోట ప్రహరీ గోడకువ్రా యించిన ఆధ్యాత్మిక దైవ వాక్యాలను ప్రార్ధనతో ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ ఆధ్వర్యంలో దొరల సమాధుల తోట ప్రహరీ గోడకు సిఎస్ఐ వారి అనుమతితో దైవ వాక్యాలు వ్రాయించాము దీని వలన ఈ ప్రాంతం అంత ఆధ్యాత్మికత సంతరించుకునింది మసాపేటను అభివృద్ధి చేసిన మేయర్ సురేష్ బాబుకు, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు కృతజ్ఞతలు తెలిపి అభివృద్ధికి మా వంతు రక్షణ సంస్థ ముందు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో రామచంద్ర రెడ్డి, త్యాగరాజు, వినోద్, శ్యాం, శ్యాంసున్, ధనమయ్య పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పులివెందుల పట్టణంలోని వీజే ఫంక్షన్ హాల్లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కడప పార్లమెంట్ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులు వారికి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక ముస్లిం సోదరుడు భక్తి శ్రద్ధలతో 30 రోజులు పాటు ఉపవాసం ఉంటూ అల్లా దయ తమ పై ఉండాలని కోరుకుంటూ ఎంతో పవిత్రంగా రంజాన్ పండుగ జరుపుకుంటారని అటువంటి పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల విందుకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కడప క్రైం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కడప టూ టౌన్ ఎస్.ఐ సంజీవ రాయుడు ఆధ్వ ర్యంలో పోలీస్, 'సశస్త్ర సీమా బల్'(ఎస్ ఎస్ బి)బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నకాష్, గౌస్ నగర్, మాసాపేట, మోచంపేట, బిస్మిల్లా నగర్ మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.ప్రశాంత వాతావర ణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిం చడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లోనూ ముందంజ

### ఉగాది సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



రాజంపేట మేజర్‌న్యూస్ : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లోనూ స్వచ్ఛంద సంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా సామాజిక సేవా కార్యక్రమాలలోనూ ముందు వరుసలో ఉంటూ సమాజం పట్ల తమ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని డివిజన్ కేంద్రమైన రాజంపేటకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే ప్రయాణికులు, వినియోగదారుల సౌకర్యార్థం మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాజంపేట పాత్రికేయులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వద్ద కడప–రాజంపేట ప్రధాన రహదారిలో మంచినీటి చలివేంద్రంతోపాటు చల్లటి మజ్జిగను ఏర్పాటు చేసి దాహార్తులైన వారిని గుర్తించి అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంతోపాటు వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజా శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేయాలన్నదే రాజంపేట పాత్రికేయుల లక్ష్యమని తెలియజేశారు. రేపు గురువారం రోజున జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన బలిజ పల్లె గంగమ్మ జాతర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు, బాటసారుల సౌకర్యార్థం మంచినీటితోపాటు చల్లటి మజ్జిగను అందజేయనున్నట్లు తెలియజేశారు. వేసవికాలం ముగిసే వరకు మంచినీటి చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బచోటి భాస్కర్, విక్రమ్, అశోక్ రెడ్డి,కళ్యాణ్, పాల ప్రకాష్,కార్తీక్, సుబ్బ నరసయ్య, మందా శివ, చౌడవరం నరసింహ, సునీల్, దుర్గయ్య, వెంకట సుబ్బయ్య, నరేష్,మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తా

### ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా

మదనపల్లె,మేజర్‌న్యూస్: చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తానని, నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు ఇమేజ్ పెంచుతానని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. ఆదివారం నీరుగట్టువారిపల్లెలోని తొగటవీర క్షత్రియ నాయకులు,టిడిపి నాయకులను కలుసుకొని వారి మద్దతు కూడగట్టారు.తొగటవీర క్షత్రియ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి రత్నమయ్య తెలుగుదేశం పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అదేవిధంగా జిల్లా చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ పట్టుచీరలకు నీరుగట్టువారి పల్లి ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు.వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువమంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వైకాపా విధానాలతో చేనేత రంగం కుదేలైందన్నారు.షాజహాన్ బాషా గెలుపు కోసం,చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

# కూటమి గెలుపు రైల్వే కోడూరుకి మలుపు

## జోరుగా కూటమి అభ్యర్థి ప్రచారం
## ముందుండి నడిపిస్తున్న టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి
## అండగా నిలుస్తున్న జనసైనికులు
## కుక్కల దొడ్డిలో గడపగడపకు కూటమి అభ్యర్థి శ్రీధర్

రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ : కూటమి గెలుపు రైల్వే కోడూరు అభివృద్ధికి మలుపు అని రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు. మంగళవారం ఆయన కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ కు మద్దతుగా జనసేన బిజెపి నాయకులతో కలిసి కుక్కల దొడ్డిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థితో పాటు జనసేన నాయకులతో కలిసి రూపానంద రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని, ఇక్కడ నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే వలన ఎటువంటి లాభం లేకుండా పోయిందని, కూటమి అభ్యర్థి విజయం సాధిస్తే రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేస్తామని, నాలుగు సార్లు వైసిపి అభ్యర్థికి అవకాశం ఇచ్చారని, ఈ ఒక్కసారి కూటమి అభ్యర్థికి మద్దతు ఇస్తే రైల్వేకోడూరు రూపురేఖలు మారుతాయని ఆయన తెలియజేశారు. సమస్యలపై అవగాహన ఉన్న అరవ శ్రీధర్ లాంటి అభ్యర్థికి మద్దతుగా నిలిస్తే యువకులు ఎంత దూరమైనా సమస్యలపై పోరాడుతారని, అభివృద్ధి గురించి ఆలోచిస్తారని, కాబట్టి రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి కూటమి అభ్యర్థికి ఘనవిజయం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

**ప్రచారానికి అనూహ్య మద్దతు**

కూటమి అభ్యర్థి ప్రచారానికి అనూహ్య మద్దతు లభిస్తుంది. గురువారం కుక్కల దొడ్డి లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కూటమి నాయకులకు ప్రజల నుండి అనుహ్య స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా ప్రభుత్వ



వైఫల్యాలను తెలియజేస్తూ రాబోవు రోజుల్లో కూటమి అభ్యర్థి గెలిస్తే రైల్వే కోడూరు ఏ విధంగా అభివృద్ధి చేస్తామో వివరిస్తున్న తీరుకు మంచి స్పందన లభిస్తుంది. అనేకమంది ప్రజలు ప్రచారంలో భాగంగా తప్పనిసరిగా మద్దతు ఇస్తామని, గత ప్రభుత్వ తీరుతో విసిగిపోయామని చెబుతుండడంతో ప్రచారానికి మంచి స్పందన లభిస్తుందని కూటమి నాయకులు తెలియజేశారు.

## ప్రజలకోసం ప్రత్యేక పూజలు - చమర్తి

**సుపరిపాలన అందించడమే ఎన్డీఏ కూటమి ధ్యేయం**



రాజంపేట మేజర్న్యూస్ : రాజంపేట మండలం ఊటుకూరు శివాలయం నందు మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితుల ఆశీర్వచన, తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ వికృత క్రీడ నుండి విముక్తి కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రజలకు సుపరిపాలన అందించడమే ఎన్డీఏ కూటమి ధ్యేయం అన్నారు. ప్రకృతిలో కలిగే మార్పులకు సంకేతంగా తెలుగు ప్రజలంతా జరుపుకునే షడ్రుచులు సమ్మిలిత పండుగ ఉగాది అని,ఈపర్వదినం నాడు ప్రజలందరి జీవితాల్లో సకలశుభాలు తీసుకురావాలని భగవంతుని ప్రార్థించానని పేర్కొన్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు విసుకు చెందారని, రోజురోజుకు ఎన్డీఏ కూటమికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని రాబోయే ఎన్నికలలో విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే ఎన్డీఏ కూటమి ధ్యేయమని ఆయన వ్యాఖ్యానించారు. అంతకు మునుపు గ్రామ ప్రజలు చమర్తి జగన్ మోహన్ రాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, యువ నాయకులు పరుశురాం నాయుడు, సూర్యనారాయణ రాజు, గ్రామ నాయకులు సాలువ కొండయ్య రాజు, జగదాపి సుబ్రహ్మణ్యం, బాలరాజు సుబ్రహ్మణ్యం రాజు, వేల్పుల బాల, లవిడి మృగరాజు, సుధీర్ రాజు, హరి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్

**ఇప్పటి వరకు 432 ఫిర్యాదులకు 427 పరిష్కారం, రూ.2,39,92,330 ల నగదు, రూ.1,67,45,406 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్**

కడప, మేజర్న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 432 ఫిర్యాదులు అందగా.. 427 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 09-04-2024 (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 432 ఫిర్యాదులు అందగా.. 427 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 5 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 80 ఫిర్యాదులు అందగా 80 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 48 ఫిర్యాదులు అందగా 48 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 10 ఫిర్యాదులు అందగా.. 9 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్‌లో ఉందన్నారు. ఎన్.జి.ఎస్.పి.1950) ద్వారా 4 ఫిర్యాదులు అందగా 4 పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 225 ఫిర్యాదులు అందగా 224 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్ లో ఉందన్నారు. సోసియల్ మీడియా ద్వారా 45 ఫిర్యాదులు అందగా... 44 పరిష్కరించడం జరిగింది. 1 ప్రోగ్రెస్‌లో ఉందన్నారు. ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 9 ఫిర్యాదులు అందగా.. 9 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఆఫ్ లైన్ ద్వారా 11 ఫిర్యాదులు అందగా.. 9 పరిష్కారమయ్యాయి. 2 ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 232 కేసులు నమోదు కాగా అందులో 128 నిజనిర్ధారణ కాగా, 104 నిరాధారమైనవిగా గుర్తించడమైనదన్నారు.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (09-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.2,39,92,330 ల మేర నగదు, రూ.1,67,45,406 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 672 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

## పంతగానితో బిజెపి నేతల భేటీ

**ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో చర్చలు మద్దతు ఇవ్వాలంటూ రాయబారం**



రైల్వేకోడూరు, మేజర్న్యూస్: టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తో బిజెపి నాయకులు మంగళవారం భేటీ అయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేద్దామంటూ బిజెపి నాయకులు చర్చలు జరిపారు. కొంతకాలంగా రైల్వే కోడూరు టికెట్ నరసింహ ప్రసాద్‌కు కాకుండా వేరే అభ్యర్థికి ప్రకటించడంతో మౌనం పాటిస్తూ, నరసింహ ప్రసాద్ తన ఆత్మీయులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్న తరుణంలో ఆయనతో బిజెపి నేతలు సంప్రదింపులు జరపడం చర్చనీయాంశమైంది. కూటమి అభ్యర్థి ప్రచారంలోనూ ప్రచారం లోనూ పంతగాని కనిపించకపోవడం, వరుసగా సమావేశాలు నిర్వహిస్తుండడం తో రైల్వే కోడూరు బరిలో ఆయన నిలబడతారనే వార్తల నేపథ్యంలో బిజెపి అభ్యర్థి తరుపున ఎంపీ అభ్యర్థికి మద్దతు కోసం కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో బిజెపి నేతలు కలవడం ఆయనకు మద్దతు ఇచ్చేందుకు పంతగాని సానుకూలంగా ఉండడంతో, రైల్వే కోడూరులో రాజకీయ పరిణామాలు ఎలా మారుతాయో అని పలువురు చర్చించుకుంటున్నారు.



## టిడిపి విజయం తథ్యం

**టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి**



ప్రొద్దుటూరు మేజర్న్యూస్: ప్రజాసమస్యల పట్ల నిరంతరం పోరాటం సాగిస్తూ, తెలుగుదేశంపార్టీ విజయబావుటాగా కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపుతూ ఎన్నికల ప్రచారంలో మాజీ శాసనసభ్యులు, టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి క్రోధి నామ సంవత్సరం లో విరోధులను కూడా ఆకట్టుకుని ఘనవిజయం సాధించాలని పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానిక నెహ్రూరోడ్ నందలి ఆయన కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారకరామారావు చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, కడప తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎంబిసి సెల్ అధ్యక్షుడు కాసారపు సురేష్, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు ఇవి.సుధాకరరెడ్డి, డా.మచ్చా నాగభూషణం(అఖండ), ఎస్.సురేష్ కుమార్, బి.లక్ష్మీనారాయణ, నందమూరి యువసేవాసమితి కార్య వర్గసభ్యులు గిత్త గురుప్రసాద్, జి. గంగాధర్, మదూరు మణి, జి.గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.